నేటి దినపత్రిక
# సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం | 18 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

నూతన నిర్మాణాలను గుర్తించి

## అనుమతులను పరిశీలించండి



నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు విధుల్లో నిబద్ధతను ప్రదర్శిస్తూ,తమ పరిధిలోని నూతన నిర్మాణాలను గుర్తించి, ఆయా నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను పరిశీలించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు.

వివరాలు 02లో

తమ సమస్యలను

## పరిష్కరించండి సారూ..

జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌కు పలువురు బాధితుల ఫిర్యాదు



నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని పలువురు బాధితులు ఎస్పీ కృష్ణ కాంత్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 93 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ..**

బాలాజీ నగర్, కోవూరు, బుచ్చి, గుడ్లూరు పరిధికి చెందిన యువకులకు, వర్క్ ఫ్రమ్ హోమ్ సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని పొదలకూరుకి చెందిన నలగట్ల భగవాన్ అనే వ్యక్తి నమ్మించి, ఒక్కొక్కరు వద్ద 1.60 లక్షల నగదు తీసుకోవడమే కాకుండా వర్ధన్ ఫైనాన్స్ కంపెనీ నుండి 3 లక్షలు వారికే తెలియకుండా లోన్ తీసుకొన్నాడని, నకిలీ జాబ్ ఆపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చాడని, జాబ్ చేయడానికి కంపెనీ లేదని,

-మిగతా 2లో

మాస్టర్ ప్లాన్ ప్రకారం సంతపేట ఆదర్శ పాఠశాల

## క్రీడా మైదానం అభివృద్ధి

- నగరంలోని అన్ని మున్సిపల్ పాఠశాలలు, పార్కుల్లో క్రీడా పరికరాలు, జిమ్ ఎక్విప్‌మెంట్
- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

ఒక మాస్టర్ ప్లాన్ ప్రకారం సంతపేటలోని నగరపాలక సంస్థ ఆదర్శ పాఠశాల (గుంటబడి) క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. సోమవారం ఉదయం సంతపేటలోని ఆదర్శ పాఠశాల క్రీడామైదానాన్ని అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇటీవల ఈ పాఠశాల క్రీడా ప్రాంగణాన్ని సందర్శించినప్పుడు రాళ్లురాప్పలు, ముళ్ల పొదలతో నిండి ఉందని, దీనిని పరిశుభ్రంగా తయారు చేయమని అధికారులకు ఆదేశాలిచ్చి చెత్తా చెదారం తొలగించి చదును చేయించినట్లు చెప్పారు. ఇది చాలా పెద్ద మైదానమని, ఈ మైదానం అభివృద్ధి కోసం ఒక కన్సల్టెన్సీతో మాస్టర్‌ప్లాన్‌ను తయారు చేయించామని, ఆ మేరకు విడతల వారీగా క్రీడా పరికరాలను ఏర్పాటు చేసి అందరికి ఉపయోగపడేలా తయారు చేస్తామని చెప్పారు. ఆరు నెలల నుంచి ఒక సంవత్సరంలోపు ఈ మైదానంలో వాకింగ్‌ట్రాక్, వాలీబాల్,

-మిగతా 2లో

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేసిన

**మంత్రి నారాయణ**




అర్జీలను సునిశిత పరిశీలన చేసి

## పరిష్కరించాలి

జాయింట్ కలెక్టర్ కార్తీక్



నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను సునిశిత పరిశీలన చేసి పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, జడ్పీ సిఇవో విద్యారమ, డిఆర్‌డిఎ పిడి నాగరాజ కుమారి, డిపిఒ శ్రీధర్ రెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయా శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా అర్జీల పరిష్కారానికి వాటిపై సునిశిత పరిశీలన అవసరమన్నారు. వచ్చిన అర్జీలలో రెవెన్యూ పరమైన అంశాలు అర్జీలు ఎక్కువగా ఉంటున్నాయని, వాటిని

-మిగతా 2లో

మనీ స్కాం కథానాయకుడు

## సుభాని కథ సుఖాంతం

సుమారు రూ.15 కోట్ల వరకు రికవరీ చేసిన డీఎస్పీ శ్రీధర్



ఇటీవల కావలిలో కలకలం సృష్టించిన అనంతార్థ అసోసియేషన్ ఎట్టకేలకే సుఖాంతమైయిందనుకోవచ్చు.

02లో

గ్రామసభలు ఆమోదం లేకుండా ఉపాధి

## పనులు చేస్తారా !

- హైకోర్టు ఆదేశాలు అమలు చేయండి
- వైసీపీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు ఆలపాక శ్రీనివాసులు




ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :

గ్రామ పంచాయతీలో ఆమోదం లేకుండా ఇష్టానుసారంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తారా.. ఇది తగదంటూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ విభా గం అధ్యక్షులు ఆలపాక శ్రీనివాసులు జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని ఆయన సోమవారం 'మేజర్‌న్యూస్'కు తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో 50 శాతం పనులు కూలీలకు కేటాయించాలని, యంత్రాలతో పనులు చేయకూడదని, అదేవిధంగా గ్రామసభలో ఆమోదం ఉన్న పనులు మాత్రమే చేయాలని హైకోర్టు చెప్పినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కాంట్రాక్టర్లకు ఉపాధి హామీ పథకం పనులు ఇవ్వడం చట్ట విరుద్ధమని, ఈ పనులు రద్దు చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా అధికారులకు వివరించామని పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు పేర్కొన్నారు. రాష్ట్ర మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులు ప్రకారం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే బాధ్యులవుతారనే విషయాన్ని జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు ఆలపాక అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# నూతన నిర్మాణాలను గుర్తించి అనుమతులను పరిశీలించండి

## కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు విధుల్లో నిబద్ధతను ప్రదర్శిస్తూ,తమ పరిధిలోని నూతన నిర్మాణాలను గుర్తించి, ఆయా నిర్మాణాలకు సంబంధించిన అనుమతులను పరిశీలించాలని కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం స్థానిక 41 డివిజన్ కోనేటి మిట్ట, సీఎన్ఆర్ ప్లాట్స్, వాకర్స్ రోడ్డు, శివాలయం సెంటర్, ఇరగాలమ్మ గేట్ సెంటర్ తదితర ప్రాంతాలలో కమిషనర్ అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా జరుగుతున్న నిర్మాణాలకు, ప్లాన్ ప్రకారం లేకుండా జరుగుతున్న నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేసి, అవసరమైతే ఛార్జిషీట్లను దాఖలు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖకు సంబంధించిన స్థలాలను పరిరక్షించుకోవడానికి, శుభ్రంగా ఉంచుకోవడానికి చర్యలు తీసుకునేలా సంబంధిత ఆలయాల ఏవో, ఈవోలకు తెలియజేయాలని అధికారులను కమిషనర్ సూచించారు. గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాల పాలైన ఆవును గుర్తించిన కమిషనర్ దాని సంరక్షణ బాధ్యతలను వెంటనే తీసుకోవాలని వెటర్నరీ వైద్యున్ని ఆదేశించారు. స్థానిక డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ తీగలు స్తంభాలకు కిందికి వేలాడుతుండటం గమనించిన కమిషనర్, సంబంధిత ఎనర్జీ అసిస్టెంట్ ఈ సమస్యను విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్‌మోహన్, రెవెన్యూ విభాగం అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, వార్డు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

# అర్జీలను సునిశిత పరిశీలన చేసి పరిష్కరించాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పరిష్కరించే దిశగా అధికారులు వ్యక్తిగత శ్రద్ధ పెట్టాలన్నారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున అధికారులు సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

**ప్రజాసమస్యల పరిష్కార వేదికకు మొత్తం 472 అర్జీలు :**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 172, మున్సిపల్‌శాఖకు సంబంధించి 48, పోలీసు శాఖకు సంబంధించి 60 , సర్వే 72 పంచాయతీరాజ్‌శాఖ 29 కాగా మిగిలినవి ఇతర విభాగాలకు సంబంధించిన అర్జీలు ఉన్నాయి.

**గ్యాస్ పైప్‌లైన్ నిర్మాణంతో రైతుల వెతలు :**

టీపీ గూడూరు మండలం పేడూరు గ్రామ రైతులు తమ పొలాల మధ్యల్లో బిపిసిఎల్ కంపెనీ వారు గ్యాస్ పైప్లైన్ నిర్మాణం కోసం 18 మీటర్ల వెడల్పున గుంటలు తీసి పొలాలను పాడు చేస్తున్నారని తెలియపరుస్తూ, రైతుల సమస్యలను పరిష్కరించాల్సిందిగా విన్నవించుకున్నారు.

**ఉపాధి హామీ పనులు కాంట్రాక్టర్లు చేయడంపై నిరసన :**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో యంత్రాలను వినియోగించరాదని చట్టాలు తెలియజేస్తున్నప్పటికీ ఆచరణలో అమలు కావడం లేదని, కూలీలకు ఉపాధి కల్పించాల్సిన ఈ పథకం కాంట్రాక్టర్లకు వరంగా మారిందని, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగ నేతలు కోరారు.

**ధాన్యం విదేశాలకు ఎగుమతి చేసేందుకు రైతులకు సహకారం అందించాలి :**

ధాన్యానికి ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధర కంటే మార్కెట్ ధర తగ్గినప్పుడు రైతులకు మార్జిన్ బోనస్ ఇప్పించాలని, అదేవిధంగా బియ్యం 160 దేశాల్లో కొరత ఉన్నందున ఆయా దేశాలకు రైతులే నేరుగా ఎగుమతి చేసేందుకు వారికి అవగాహన కల్పించాలని టిడిపి రైతు విభాగ నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

### మాస్టర్‌ప్లాన్ ప్రకారం సంతపేట

# ఆదర్శ పాఠశాల క్రీడా మైదానం అభివృద్ధి




*(మొదటి పేజీ తరువాయి)*

కబడ్డీ, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, హాకీ, నెట్ క్రికెట్ కోర్టులను ఏర్పాటు చేయను న్నట్లు చెప్పారు. తొలివిడతగా కాంపౌండ్‌వాల్, వాకింగ్ ట్రాక్, బాస్కెట్‌బాల్ కోర్టును ఏర్పాటు చేసేలా అధికారులకు ఆదేశిలిచ్చినట్లు చెప్పారు. నగరంలోని అన్ని మున్సిపల్ పాఠశాలల హెచ్ఎంలతో సమావేశమై పాఠశాలల సమస్యలపై చర్చించామని, వారి సూచించిన సమస్య లపై అధ్యయనం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించి నట్లు చెప్పారు. నగరంలోని 54 డివిజన్లలోని పార్కులు, మున్సిపల్ పాఠశాలల్లో క్రీడాపరికరా లు, జిమ్ ఎక్విప్‌మెంటు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే మూడు నెలల్లో ఇవన్నీ అందు బాటులోకి వస్తాయన్నారు. అన్ని మున్సిపల్ పాఠశాలల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని యాక్ట్ యాజమాన్యాన్ని కోరగా, వారు సానుకూ లంగా స్పందించారని, వారికి ప్రత్యేక ధన్యవాదా లు తెలిపారు. నగరంలోని అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, తాగునీటి సమస్య పరిష్కారంపై దృష్టిపెట్టినట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా ఎవరూ కూడా ఈ మైదానం అభివృద్ధిపై దృష్టి సారించలేదని, మంత్రి నారాయణ చొరవతో ఈ పాఠశాల మైదా నం రూపురేఖలు పూర్తిగా మారిపోనున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు.

**స్వచ్ఛాంధ్ర సాధనే లక్ష్యం : మంత్రి**

రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మార్చడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ ద్వారా ప్రజలకు ఎక్కువగా రోగాలు వస్తు న్నాయని, వీటిని అరికట్టేందుకు సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్లు, వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను రాష్ట్రవ్యా ప్తంగా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 2014–19లో తమ ప్రభుత్వ హయాంలో విశాఖ పట్టణం, గుంటూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయగా, మరో 10 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం వీటిని నిర్లక్ష్యం చేయడంతో పనులన్నీ ఆగిపోయాయని చెప్పారు. అన్ని మున్సిపాలిటీల్లో ప్రతిరోజూ 6700 మెట్రిక్ టన్నుల చెత్త వస్తుందన్నారు. రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్త అన్ని మున్సిపాలిటీలలో పేరుకుపోయిందని, ఈ చెత్త మొత్తాన్ని అక్టోబరు 2 గాంధీ జయంతి నాటికి పూర్తిగా తొలగిం చాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, ఆ మేరకు చర్యలు చేపట్టామన్నారు. డంపింగ్ యార్డులలో ఎటువంటి చెత్త లేకుండా చేస్తామ న్నారు. నెల్లూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంటుకు టెండ ర్లు పిలిచామని, రాజమండ్రి, కాకినాడ, రాయల సీమలో 2 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు మొదలుపెట్టినట్లు చెప్పారు. ఈ ప్లాంట్ల ద్వారా చెత్తను కాల్చి విద్యుత్ తయారు చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా ఉందని, అభివృద్ధి కార్యక్రమాలను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలో మరింత వేగంగా అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేయడమే లక్ష్యంగా తమ ప్రభు త్వం పనిచేస్తుందన్న మంత్రి, రాష్ట్ర ప్రజలందరూ కూడా రెండేళ్ల పాటు ప్రభుత్వానికి సహకరిం చాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సమీపంలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన మంత్రి నారాయణ**

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురు బాధితులకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో చెక్కులను 7 మంది బాధితులకు అందజేసి కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని బాధితులకు అండగా నిలుస్తుందని మంత్రి చెప్పారు.

### మనీ స్కాం కథానాయకుడు

# సుభాని కథ సుఖాంతం

**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల కావలిలో కలకలం సృష్టించిన అనంతార్ధ అసోసియేషన్ ఎట్టకేలకే సుఖాంతం అయిందని అనుకోవచ్చు. ఈ అనంత అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న ఈ మనీ స్కాంలోనే మొత్తం 17 మందిలో వ్యవస్థాపకులైన సుభాని, ఇంకొక ముద్దాయిని అరెస్టు చేసి వారి వద్ద ఉన్న ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంకులో ఉన్న నగదును, లాప్టాప్, సెల్ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి కావలి డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు. గతంలో కూడా తెలంగాణ, వైజాగ్ తదితర ప్రాంతాల్లో ఇలాంటి మనీ స్కీం కార్యకలాపాలు నిర్వహించి, అక్కడ సంబంధిత ప్రదేశాల్లో పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కాగా అక్కడి నుంచి ఇక్కడికి వచ్చి ప్రజలకు ఎక్కువ ఆశ చూపించి ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, వీరిని అరెస్టు చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన కావలి రూరల్ సిఐ రాజేశ్వరరావు, రెండవ పట్టణ సిఐ గిరిబాబు, ఒకటో పట్టణ సిఐ ఎండి ఫిరోజ్, సిబ్బందికి వారు అభినందనలు తెలిపారు. ప్రజలు ఇలాంటి అత్యాశకు పోకుండా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు తెలిపారు.

## తమ సమస్యలను పరిష్కరించండి సారూ..

*(మొదటి పేజీ తరువాయి)*

నగదు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. బాలాజీ నగర్ పరిధికి చెందిన వ్యక్తికి, తను పొగతోటలో ఓ హాస్పిటల్ లో పని చేస్తున్నప్పుడు బుచ్చిలో వాలంటీర్ గా పని చేస్తున్న నూర్ జహాన్ అనే మహిళ తన కుమారునికి వెటర్నరీ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి 1.25 లక్షల నగదు తీసుకొని 5 నెలల నుండి ఇబ్బంది పెడుతుందని, విచారించి న్యాయం చేయాలని కోరారు. నవాబ్ పేట పరిధికి చెందిన మహిళ తన భర్త కుటుంబాన్ని పట్టించుకోకుండా వేధిస్తున్నాడని, పిల్లల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని, ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలన్నారు. టీపీ గూడూరు పరిధికి చెందిన మహిళని, హరీష్ అనే వ్యక్తి పాత పరిచయంను ఆసరాగా తీసుకొని వెంటపడి వేధిస్తున్నట్లు, గతంలో ఫిర్యాదు చేసిన మార్పు రాలేదని, విచారించి న్యాయం చేయాలన్నారు. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన వృద్ధురాలిని, తన పేరు మీద ఉన్న స్థలం పత్రాలు తీసుకొని పెద్ద కొడుకు వేధిస్తున్నాడని, బాధలకు గురిచేస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు. బిట్రగుంట పరిధికి చెందిన మహిళ, భార్యాభర్తల వివాదం కారణంగా కేసు ఉన్నట్లు, నా భర్త స్నేహితుడు జోక్యం చేసుకొని కేసు వాపస్ తీసుకోవాలని బెదిరిస్తున్నాడన్నారు. బాలాజీ నగర్ పరిధికి చెందిన మహిళను తన భర్త, అత్తమామలు వేధిస్తున్నారని, భర్త చెడు అలవాట్లకు లోనై బాధలు పెడుతున్నాడని, కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా స్టేషన్ డిఎస్పీ రామారావు, ఆత్మకూరు డిఎస్పీ వేణుగోపాల్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కావలి సీడీపీఓపై హైకోర్టుకి వెళ్తాం : ఎస్కే రెహానా బేగం



**కావలి, మేజర్‌న్యూస్ :** అంగన్వాడి కార్మికులకు రావలసిన ఈవెంట్ల బకాయి వేయకుండా సంవత్సరాల తరబడి జాప్యం చేస్తున్న కావలి సీడీపీఓపై చర్యలు తీసుకోవాలని కోరుతూ, సోమవారం ఆర్డీఓ వంశీకృష్ణకి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే రెహానా బేగం అంగన్వాడి కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కావలి సీడీపీఓగా పనిచేస్తున్న సౌజన్య గతంలో బుచ్చి, కోవూరు, మండలాల్లో పని చేసిన చోట్ల అంగన్వాడి కార్మికులకు ఈవెంట్లు పెట్టిన సందర్భాలు లేవన్నారు. అల్లూరు, దగదర్తి, బుచ్చి ఆ మండల పరిధిలోని 254 సెంటర్‌లో ఒక్కొక్క సెంటర్‌కి 5వేలు చొప్పున ఈవెంట్లు డబ్బులు జమ చేయకుండా కార్మికులను అనేక విధాలుగా ఇబ్బందులు ఇబ్బందులకు గురి చేసి కావలికి వచ్చారని అన్నారు. ఇక్కడికి వచ్చిన తర్వాత కూడా కార్మికులకు ఈవెంట్లు డబ్బులు, ఇంటి బాడుగలు పెట్టలేదని మండిపడ్డారు. అంతేకాకుండా ప్రతినెల నిర్వహించాల్సిన ప్రాజెక్టు మీటింగులు సక్రమంగా నిర్వహించడం లేదని కార్మికుల సమస్యలపై యూనియన్ల తరఫున చెప్పుకోవడానికి కార్యాలయానికి వెళితే అక్కడ ఆమె అందుబాటులో ఉండారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రాజెక్టు మీటింగులు పెట్టి ఒక టీఏ బిల్లు చెల్లిస్తామని చెబుతుంటే ఇప్పటికీ సిడిపిఓ ప్రాజెక్టుల మీటింగ్లు పెట్టిన దాఖలాలు లేవన్నారు. సిడిపిఓ విధుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే మా కార్మికుల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆర్డీవోకి తెలిపినట్లు వెల్లడించారు. రిటైర్మెంట్‌కి దగ్గర్లో ఉన్న సిడిపిఓ కార్మికుల పొట్ట కొట్టకుండా వాళ్లకి ఇవ్వవలసిన ఈవెంట్లుకు రావలసిన బకాయిలు మొత్తం వెంటనే చెల్లించాలని, అలాగే ప్రతి నెల ప్రాజెక్టు సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఇప్పటికైనా ఆర్డీవో స్పందించి కార్మికులకు ఇవ్వవలసిన ఈవెంట్లు బకాయి లను వెంటనే ఇప్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

**చట్ట విరుద్ధం ఏదైనా శిక్షార్హమే**

# దురాశకు పోవడం కూడా చట్ట ఉల్లంఘనే..



**సుభాని నియమిత ఏజంట్లు, మదుపరులపై చర్యలు ఉండవా?**

**కావలి, మేజర్‌న్యూస్ :** లంచం తీసుకోవడమే కాదు ఇవ్వడం కూడా నేరమే ఇది చట్టం చెబుతున్న మాట. అలాగే చట్ట పరిధులు, నైతికత మరిచి దూరాశకు పోయి అశాంతికి కారణమైన వారు కూడా విచారణార్హులే ఇది చట్టం నైతిక స్వపరూపంతోపాటు మేధావి వర్గం చెబుతున్న మాట. ఈ క్రమంలో కావలి షేర్ మార్కెట్ పేరుతో మోసానికి పాల్పడ్డ సుభానితోపాటు అనుమతి లేని లావాదేవీలు తప్పని తెలిసి సహకరించిన ఏజంట్లు.. దురాశతో ప్రపంచంలో ఎక్కడా లేని 96 శాతానికి పైగా వృద్ధి రేటు ఆశించిన పెట్టుబడి దారులను కూడా నేరం చేసిన వారికింద ఎందుకు లెక్క కట్టకూడదు అనేది విజ్ఞులైన ప్రజలు ప్రశ్నిస్తున్న వైనం. పెట్టుబడుల సేకరణకోసం అనేక అనుమతులు తీసుకోవలసి ఉన్న నేపథ్యంలో చట్టబద్ధమైన వివరాలన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. కానీ అల్ప సంపాదనే ధ్యేయంగా కొందరు చేస్తున్న దుందుడుకు స్వార్థపూరిత పనులు క్రిమినల్ నేరాలకు కారణభూతం ఔతున్నాయి. గతంలో ఇదే తరహాలో హింపేరిటఓ దగా సంస్థ ఏజంట్లకు భారీ ఆఫర్లు ఇచ్చి ప్రచారం చేయించి ప్రజలనుంచి కోట్లాది రూపాయలు కొల్లగొట్టింది అందరికి ఎరుకే. అలాంటి మోసాలు పైకి కనిపించనివి చాలానే ఉన్నాయి. ఈ తరహా ఘటనలు తీవ్ర క్రిమినల్ క్రైమ్‌కు దారితీసిన సందర్భాలెన్నో ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో చట్ట పరిధికి వెలుపల జరిగే అన్ని ఆర్థిక లావాదేవీలు నెరపూరితమైనవిగా పరిగణించాల్సిన అవసరం ఉంది. ఈ మేరకు ప్రభుత్వాలు, విచారణ సంస్థలు తగిన అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకోవాలని విమర్శకులు, విశ్లేషకులు కోరుతున్నారు.

# అంగన్వాడివర్కర్ల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయు




**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా అంగన్వాడి వర్కర్స్ ఐసీడీస్ ప్రాజెక్ట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్ మాట్లాడుతూ.. అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్‌లకు చేసిన 42రోజుల సమ్మె కాలంలో గత ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందాలను జీఓలు ఇచ్చి అమలు చేయాలని కోరారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, గ్రాడ్యూవిటి అమలు చేయాలని అన్నారు. మిని సెంటర్‌లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, బకాయిలు ఉన్న సెంటర్ల అద్దె బిల్లులు, టీఏలు ఇవ్వాలని అన్నారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ లీడర్స్ మస్తానమ్మ,గీతా దేవీ, శారదమ్మ మాట్లాడుతూ.. అన్ని యాప్‌లను కలిపి ఒకే యాప్ చేయాలని, ఉచిత గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని, వేతనంతో కూడిన మెటర్నటి సెలవులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సూపర్వైజర్ పోస్టు భర్తీ చేయాలని, ప్రి స్కూల్స్‌ను బలోపితం చేయాలని, అంగన్వాడిల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఇందుకూరు పేట ఐసీడియస్ ప్రాజెక్ట్ కమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులురాజా, చాన్ బాషా, కోటేశ్వరరావుదయా సాగర్, అంగన్వాడి వర్కర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటా జనాభా సర్వే



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలో హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఈనెల 24వ తేది వరకు ఇంటింటా సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్యానల్ న్యాయవాది పి.రమేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మన్నారపు సిద్దయ్య గిరిజన కాలనీలో ఇంటింటికి వెళ్లి సర్వేలో భాగంగా వివరాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్యానల్ న్యాయవాది రమేష్ మాట్లాడుతూ.. సర్వేలో పిల్లల వివరాలు, దివ్యాంగులు, అనారోగ్యం, బాల్య వివాహాలతోపాటు పలు విషయాలపై పిల్లల తల్లిదండ్రుల నుంచి వివరాలు సేకరించి జిల్లా అధికార సంస్థకు సమాచారాన్ని పంపడం జరుగుతుందన్నారు. గూడూరు 7వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి పర్వీన్ సుల్తాన బేగం సూచనలతో ఇంటింటా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీలత, ఆశావర్కర్ అరుణమ్మ, అంగన్‌వాడీ టీచర్ సుజాత పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డేకు పలు సమస్యలపై అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలం గ్రీవెన్స్ డే సందర్భంగా అధిక సంఖ్యలో పలు సమస్యలపై సోమవారం హాజరయ్యారు. మొదటిగా గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు చేరుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను అర్జీదారు తరఫున గృహ నిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులు అర్హులకు అందేలా చూడాలని తెలిపారు. అలాగే ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు వారికి కలిసి మాలేపాటి సుబ్బానాయుడు మండల అధికారులతో ప్రజల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. హాజరైన ప్రజలు మాలేపాటి సుబ్బానాయుడు, పార్టీ రవీందర్ నాయుడు ప్రతి గ్రీవెన్స్ డేకు అక్కడికి వచ్చిన ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేయడం, అనంతరం అచుట్టు పక్కల ప్రాంతాల గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని వారికి మరోసారి జరిగింది.

### అనాథ మహిళను హక్కున చేర్చుకున్న సింహాద్రి రావు భవాని




**బోగోలు, మేజర్‌న్యూస్ :** అనారోగ్యంతో బాధ పడుతూ నా అనుకున్న వారు ఎవ్వరూ ఆదరించక వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత శక్తి లేక ఆకలితో అలమటిస్తూ కోవూరు దగ్గర రోడ్డు మీద పడిపోయివున్న వెంకటరమణమ్మ (30 ఏళ్ల) అనే మహిళను స్థానిక ఆశ వర్కర్ ద్వారా విషయం తెలుసుకున్న బోగోలు మండలం మంగమూరు ఆదరణ కేంద్రం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ డైరక్టర్ సింహాద్రి రావు భవానిలు చేరదీసి హక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా సింహాద్రి రావు మాట్లాడుతూ.. అనారోగ్యంతో అన్నం కూడ తినలేకున్న వెంకటరమణమ్మకు వైద్యం చేయించి కోలుకున్న తరువాత తన పూర్తి వివరాలు కనుక్కుంటామని బంధువులు రానివ్వకుంటే కన్న బిడ్డలా చూసుకుంటామని తెలిపారు.

### నలుగురు పేకాటరాయుళ్ళు అరెస్ట్ : ఎస్ఐ జిలానీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం పడకండ్ల శివార్లలో దాడులు నిర్వహించి నలుగురు పేకాటరాయుళ్ళను అరెస్ట్ చేశామని స్థానిక ఎస్ఐ షేక్ జిలానీ పేర్కొన్నారు. డీఎస్పీ వేణుగోపాల్ ఆదేశాల మేరకు సీఐ గంగాధర్ పర్యవేక్షణలో తమ సిబ్బందితో ఈదాడులు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. గ్రామ శివార్లలోని పొలాల్లో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారినుండి 10500రూపాయల నగదును, నాలుగు మోటర్‌సైకిళ్లను, 2సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ పేర్కొన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తామని ఎస్ఐ జిలానీ తెలిపారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ : మంత్రి నారాయణ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నగరంలోని సుబేదార్ పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి నారాయణ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో వార్డులను వివిధ విభాగాలను పరిశీలించిన ఆయన రోగులకు అందుతున్న వైద్య వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యంగా ప్రజలు మూడు కారణాలతో అనారోగ్యాల బారిన పడతారని, వాటిలో ప్రధానంగా సాలిడ్ వేస్ట్, ఇళ్ల నుండి వచ్చే లిక్విడ్ వేస్ట్ ఆసుపత్రుల నుంచి వచ్చే మరోరకం వేస్ట్ అని తెలిపారు. ఈ రకమైన జబ్బులను అరికట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లను, శివరేజ్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. నెల్లూరులో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్లు పిలవనున్నామని, 2014-19లో తాను మంత్రిగా ఉన్నప్పుడు విశాఖపట్నం గుంటూరులో ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీల నుండి 6700 మెట్రిక్ టన్నులు చెత్తలో 2000 మెట్రిక్ టన్నుల చెత్త మాత్రమే దహన ప్రక్రియ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త దిబ్బ తయారు చేసి పెట్టిందని, ఏడాది అక్టోబర్ 2లోగా చెత్త దెబ్బలు లేకుండా క్లియర్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజలు ఆరోగ్యంగా




ఉంటే వారి ఆదాయం పెరుగుతుందని ప్రజల ఆదాయం పెరిగితే ప్రభుత్వానికి టాక్స్ రూపంలో ఆదాయ వనరులు చేకూరుతాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వాకింగ్ ట్రాక్లు వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేయాలని సూచించడం జరిగిందన్నారు. 2014-19లో వీటన్నిటిని పూర్తి చేసి చివరి దశలో ఉండగా ప్రభుత్వం మారడంతో కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని మంత్రి చెప్పారు.

# శైవ క్షేత్రాలకు బస్సు సర్వీస్ ప్రారంబించిన ఎమ్మెల్యే కాకర్ల



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్వయంభు స్వయవక్షేత్రాలైన భైరవకోన, సిద్దేశ్వరంకు బస్సు సర్వీసును ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోమవారం ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం, సిద్దేశ్వరం, భైరవకోనను పర్యాటక కేంద్రంగా, అభివృద్ధి చేసుకునే క్రమంలో, బస్సు సర్వీసును ప్రారంభించారు. ముందుగా పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, బస్సు ద్వారం దగ్గర రిబ్బన్ కటింగ్ చేసి, జెండా ఊపి, బస్సు ను స్టార్ట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి సహకారంతో, భక్తుల కోరిక మేరకు, అవసరం దృష్ట్యా బస్సు సర్వీసును, ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సర్వీసు వారంలో ఒక్కరోజు అనగా సోమవారం ఉదయం 7:30 గంటలకు ఉదయగిరిలో బయలుదేరి సిద్దేశ్వరం వెళ్లి అక్కడ నుండి నేరుగా భైరవకోనకు చేరుకుంటుంది. అక్కడ గంట వ్యవధి తర్వాత తిరిగి ఉదయగిరికి చేరుకుంటుంది. కనుక ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. గత ఎనిమిది నెలల కాలంలో ఉదయగిరి డిపో మేనేజర్ శ్రీనివాసరావు సహకారంతో అనేక ప్రాంతాలకు బస్సు సర్వీసులను పున్వర్ధించినట్లు తెలిపారు. ఉదయగిరి కూటమి నాయకుల, సారథ్యంలో మెట్ట ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ రియాజ్, బొజ్జ నరసింహులు నల్లిపోగు రాజా నల్లిపోగు నరసింహులు గడ్డం వెంకటేశ్వర్లు గడ్డం శీను బొజ్జ శీను, తుమ్మల కిరణ్ చింతనబోయిన శివకుమార్, అడుసుమల్లి వెంకట సుబ్బయ్య, సందానిలు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆధార్ కేంద్రాల ఏర్పాటు చేయాలి

- గిరిజనుల పట్ల నిర్లక్ష్యం తగదు
- శబ్దాలుగా రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నారు
- సమాజంలో అట్టడుగు వర్గాలైన ఎస్టీలు పట్ల చిన్న చూపు తగదు
- పాలకులు మారుతున్న వాళ్ళకి న్యాయం జరగడం లేదు
- సీఎం, డిప్యూటీ సీఎంలు గ్రామీణుల అభివృద్ధికి పెద్దపెట్టవేశారు
- వాళ్ళ అభివృద్ధికి కృషి చేస్తున్నారు
- కనీస వసతులైన రోడ్లను బాగు చేయండి
- జాయింట్ కలెక్టర్‌కు నూనె వినతి

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో ఆధార్ కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో గిరిజన సమస్యలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గిరిజనులు నివసించే ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో అట్టడుగు వర్గాలైన గిరిజనుల పట్ల చిన్నచూపు తగదని తెలిపారు. పాలకులు మారుతున్న గిరిజనలకు మాత్రం న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు.



**సీపీఐ రామకృష్ణ వ్యాఖ్యలు అర్ధరహితం**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను విమర్శించే స్థాయి సీపీఐ రామకృష్ణకు లేదని వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని అభినందించాలన్నారు. అంతేగాని విమర్శలు చేయకూడదు సూచించారు. పవన్ కళ్యాణ్ లాంటి నిజాయితీపరులను విమర్శించడం తగదు అని హితవు పలికారు. ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు పవన్ కళ్యాణ్ తోనే, దీనిని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి అదే నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. అనంతరం డిఎస్పి కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రంలో గునుకుల కిషోర్, పవన్ యాదవ్, ప్రశాంత్,కలువాయి మండల అధ్యక్షులు పెరంకొండ మనోహర్, కలువాయి మండలం కుల్లూరు పంచాయతీ రాజుపాలెం గ్రామస్తులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల సమన్వయ సమావేశం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూల స్థానేశ్వర స్వామి వారి దేవస్థానం, మూలాపేట నందు దేవస్థానం వద్ద ఫిబ్రవరి 21 నుండి మార్చి 3వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం 11.00 గటలకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పా ట్లను గురించి సమన్వయ సమావేశం నిర్వహించెదరు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రెవెన్యూ డివిజనల్ అధికారి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు గురించి వివిధ శాఖాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తు న్నట్లు భక్తులకు అందరికి తెలియజేయడం జరిగిందని కార్యనిర్వాహణా ధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణానికి చెందిన పెండ్యాల రామకృష్ణ-విజయమ్మ కుమార్తె కోటి నాగచైతన్య వివాహం కావలి పట్టణంలోని కలయిక కళ్యాణంలో జరిగింది. వారి వివాహ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అలాగే బోగోలు మండలం టీడీపీ పార్టీ చెందిన కుందుర్తి వెంకట- వరప్రసాద్ విజయ మనవడు సాయి భవిష్యన్ పుట్టినరోజు వేడుకను కావలి మాగుంట పార్వతమ్మరోడ్ లో ఇందిరా ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కావ్య హాజరై కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాలుడు సాయి భవ్యన్స్‌ను ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాజ్ కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, తిరువీధి ప్రసాద్, రాము, చిలకపాటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంచి సాయి భరత్‌కు డాక్టరేట్ ప్రదానం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ మేనేజ్‌మెంట్ ఫ్యాకల్టీలో బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ పరిశోధన విద్యార్థి కంచి సాయి భరత్ తన పరిశోధనలో విశేష కృషి చేసి 'ప్రాస్పెక్ట్స్ అండ్ ఛాలెంజస్ ఫేసుడ్ బై ది న్యూ ఇంట్రెప్రెనేర్స్ అఫ్‌ఎంఎస్‌ఎంఈ- ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టూ ఎస్‌పీఎస్ నెల్లూరు డిస్ట్రిక్ట్ ఆంధ్రప్రదేశ్' అనే అంశంపై అధ్యయనం నిర్వహించి పీహెచ్‌డీ పట్టా సాధించారు. భరత్ చేసిన ఈ పరిశోధన జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించబడింది. ఆయన ఈ పరిశోధనను డాక్టర్ పి.చెంచురెడ్డి పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం విశ్వవిద్యాలయ పరిపాలన భవనంలో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.విజయ భాస్కరరావు చేతుల మీదుగా కంచి సాయి భరత్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సిహెచ్. వెంకటరయులు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు పాల్గొని భరత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

### మద్దతు ధర కోల్పోతున్న రైతులకు

# ప్రభుత్వం ధాన్యం సేకరించడంలోనూ తీవ్ర అన్యాయం

**రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మద్దతు ధర కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ధాన్యం సేకరించడంలోనూ తీవ్ర అన్యాయం జరుగుతుం దని, రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేపీ నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు నర్సోజికి వినతిపత్రం ఇచ్చారు. మద్దతు ధర లేకుండా నష్టానికి రైతులు తమ పంటలను అమ్ముకుంటు న్నారు. నెల్లూరు జిల్లాలో 20లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కానుంది. జిల్లా అధికారులు 11లక్షలు మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని మాత్రమే సేకరించాలని నిర్ణయిం చారు. అధికార అనధికారికంగా జిల్లాలో 6లక్షల ఎకరాలకు పైగా వరిసాగు బడి జరిగింది. సివిల్ సప్లైస్ వారు 3.5లక్షల ఎకరాలలో మాత్రమే ధాన్యం సేకరించాలని నిర్ణయించారు. గత రెండు మూడు సీజన్లలో బిపిటి 23000. కేఎన్ఎమ్ 24వేలు, ఆర్ఎన్ఆర్ 26వేల రూపా యల చొప్పున పుట్టి ధాన్యాన్ని విక్రయించుకున్న రైతాంగంకు నేడు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదు. బిపిటి రకం 16-17 వేల మధ్య కెఎన్ఎమ్ 17-18 వేల మధ్య ఆర్ఎన్ఆర్ 18 18 1/2వేల రూపాయలకు విక్రయించు కుంటు న్నారు. అధికారిక ఆయకట్టు 5లక్షలు ఎకరాలకు ఈ క్రాప్ నమోదయి ఉంటే అందులో 3.5 లక్షలు ఎకరాలులో మాత్రమే ధాన్యం సేక రణ అమలవుతుంది. అనధికార ఆయకట్టు చెరు వులు బివాగులు బిపోరంబోకులు వంకలలో రైతులుసాగుచేసిన లక్ష ఎకరాలు ఈ క్రాప్‌లో నమోదు చేయడం లేదు. జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలలో రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ చేసే అవకాశం లేనందున రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారు. నెల్లూరు జిల్లాలో రైతాంగం పంటను ఎండబెట్టుకునేందుకు ప్లాట్ ఫారంలో లేనందున దళారులకు గిట్టుబాటు ధర కంటే తక్కువ రేటుకు విక్రయించుకుంటున్నారు. మిల్లర్ల వద్ద డ్రైయర్లు సదుపాయం ఉన్నందున మిల్లర్లను ప్రభుత్వం ఒప్పించి తేమ శాతంతో సంబంధం లేకుండా రైతాంగం నష్టపోకుండా విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి రమేష్ విజ్ఞప్తి చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖ మంత్రిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి తలెత్తినప్పుడు అనధికారాయకట్టు రైతాంగం నష్టపోకుండా చర్యలు తీసుకున్నారు. అలాంటి చర్యలను పునరుద్ధరించాలని మిడతల రమేష్ వ్యవసాయ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరాల సుబ్బారెడ్డి, అలీ, రవి కుమార్ యాదవ్, కంచర్ల నారాయణ యాదవ్, సిహెచ్ కాలంగి సుబ్బారావు, నారాయణరావు, పి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం సొసైటీలో దాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం సొసైటీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అధికార పార్టీ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రవీంద్ర రెడ్డి, పలు గ్రామాల రైతులు హాజరయ్యారు. అదేవిధంగా జిల్లా సబ్ డివిజన్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ ఆదినారాయణ, ఇందుకూరుపేట డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజ్ కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, స్థానిక సొసైటీ అధికారులు హాజరు కావడం జరిగింది. ఈ నేపథ్యంలో రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియపరిచారు. మిల్లర్లు తోపాటు దళారులు బారిన పడకుండా రైతులు మద్దతు రాష్ట్ర ప్రభుత్వానికి పండించిన వరి ధాన్యం అమ్మకాలు చేసుకోవాలని అధికారులు సూచించారు. గోనె సంచులు ఉచితంగా ఇస్తూ రవాణా ఖర్చులు కూడా ప్రభుత్వం భరిస్తున్న విషయాన్ని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీల ధర్నా



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆపరిష్కృతంగా ఉన్న అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం సీఐటీయ ఆధ్వర్యంలో కార్యకర్తలు, ఆయాలు నినాదాలతో కూడిన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ 184 పర్యవేక్షకుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చాలన్నారు. అంగన్వాడీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఆయాల పదోన్నతికి నిర్దిష్టమైన మార్గదర్శకాలను రూపొందించాలన్నారు. సమస్యలను పరిష్కరిం చకుంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, గడ్డం నాగేశ్వరరావు, రజియా, ప్రమీలాదేవి, అం గన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్యంతో గ్రామీణ ప్రాంతాలు విలవిల

● **అధికారులకు బీజేపీ నాయకులు వినతి**



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పరిశ్రమల కాలుష్యంతో గ్రామీణ ప్రాంతాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా సోషల్ మీడియా విభాగం అధికారులకు ఫిర్యాదు చేసింది. సోమవారం ఎంపీడీవో నాగమణి, రెవెన్యూ శాఖ డిప్యూటీ తాసిల్దార్ ప్రదీప్‌లకు ఆ విభాగం నాయకులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అనేక అంశాల పైన ఫిర్యాదు చేశారు. దేవాలయాలు పాఠ శాలల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటును అడ్డుకోవాలని తెలియజేశారు. అదే విధంగా మండల కేంద్రంలో భారీ వాహనాలు ఎక్కువగా ఉన్నాయి అని ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్డు వెంబడి నిలిపివేస్తూ ఉంటున్నారని ఈ విషయంలో అధికారాలు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

## అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడుగా నియమితులైనటువంటి మృతుజా హుస్సేన్‌ను సోమవారం శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి బిట్ వన్ ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య మాట్లాడుతూ.. పదవి వచ్చిందనే సంబరపడిపోకుండా అందరికీ కలుపు కొని ఆదర్శప్రాయంగా నిలబడాలన్నారు. జిల్లా వైసీపీ నాయకులు ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి ఆయనకు కట్టబెట్టారన్నారు. ఈ పదవి ఆయనకు వచ్చేటందుకు ఎంతగానో కృషి చేసిన మన పెద్దాయన మేకపాటి రాజమోహన్‌రెడ్డి, రాజగోపాల్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి మండల వైసీపీ నాయకులు గడ్డం హాజరత్తయ్య, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 50 పడకల ఆసుపత్రుని తనిఖీ : ఎమ్మెల్యే



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడారు. వైద్యశాల సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి తగు సూచనలు సలహాలను అందజేశారు. ఆస్పత్రిలో రోగుల వల్ల ఇన్ఫెక్షన్ రాకుండా చూసుకోవాలని తెలిపారు. పేషంట్లను ఎక్కువ సమయం లేకుండా ఉండేందుకు వారికి సమయాన్ని తెలియజేసి ఆ సమయంలో వచ్చేటట్లు చూసుకోవాలన్నారు. మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలోని ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుబాటులో ఉండే విధంగా సౌకర్యలు చేపట్టాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న ఎస్కే రియాజ్ తుమ్మల కిరణ శివకుమార్, బొజ్జ నరసింహులు, బొజ్జ శ్రీనివాసులు, గడ్డం వెంకటస్వామి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోడ్డుభద్రత సమిష్టిబాధ్యతగా భావించాలి

## తప్పకుండా నియమావళి పాటించాలి ఆత్మకూరు సిఐ గంగాధర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రోడ్డుభద్రత అందరి సమిష్టిబాధ్యతగా భావించాలని, రోడ్డు నియమాలను అందరూ తప్పకుండా పాటించాలని, ప్రమాదరహిత సమాజం అందరి లక్ష్యం కావాలని ఆత్మకూరు సీఐ జి.గంగాధర్ కోరారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా స్థానిక బీఎస్ఆర్ జూనియర్ కాలేజిలో అవగాహనా సదస్సు నిర్వహించి ప్రసంగించారు. వాహనాలను నడిపేవారు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలని, రోడ్డునియమావళిని పాటించాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్లు, సీట్‌బెల్టులు తప్పకుండా వినియోగించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డుప్రమాదాలు, రోడ్డుభద్రత అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు సిఐ గంగాధర్ బహుమతులందజేశారు. సీఐ గంగాధర్‌ను కాలేజి కరస్పాండెంట్ నరశింహులునాయుడు శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు.



**విజేతలు వీరే :** రోడ్డు ప్రమాదాలు, దుష్పరిణామాలు అంశంపై జరిగిన వ్యాసరచనపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతీప్రధానం గావించారు. తెలుగు మీడియం సీనియర్ విభాగంలో పి.సౌమ్యశ్రీ (శ్రీమన్నారాయణ స్కూల్), వి.గిరిధర్ (ప్రభుత్వ ఉన్నతపాఠశాల), పి.ప్రాగ్విత (జెడ్పిబాలికోన్నతపాఠశాల) ప్రథమ, ద్వితియ, తృతియస్థానాలు పొందారు. జూనియర్ విభాగంలో పి.రేణువైరిక (ప్రగతిస్కూల్), వి.వెంకటసందీప్ (శ్రీమన్నారాయణస్కూల్), కె.నందిని(ప్రగతిస్కూల్)లు ప్రథమ, ద్వితియ, తృతియస్థానాలు పొందారు. ఇంగ్లీష్‌మీడియం సినియర్‌విభాగంలో వి.చందన (బాలికోన్నత పాఠశాల), ఎస్.శశి (శ్రీనివాసాస్కూల్), డి.జాహ్నవి (సెంట్‌మేరీస్‌స్కూల్), ఎస్.కెమన్నన్ (సెంట్‌మేరీస్‌స్కూల్)లు ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాలు పొందారు. జూనియర్ విభాగంలో ఎస్.కె.సమ్రీన్ (గాయత్రిస్కూల్), ఎం.అమీనా (గాయత్రిస్కూల్), సయ్యద్ అర్సలిహా (సెయింట్‌మేరీస్‌స్కూల్)లు ప్రథమ, ద్వితియ, తృతియ స్తానాలు పొంది బహుమతు అందుకున్నారు.

# మృతుల కుటుంబాలకు కంచి ట్రస్ట్ ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన రెండు కుటుంబాలవారికి 10వేల రూపాయల వంతున 20వేల రూపాయలను శ్రీ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి సోమవారం అందజేశారు. నిత్యాన్నదాతగా, అనేక సామాజికసేవా కార్యక్రమాల ప్రదాతగా ఉన్న పరమేశ్వరరెడ్డి ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెండేళ్ళక్రితం నిత్యాన్నదానాన్ని ప్రారంభించి అందుకుగాను దాదాపు 65లక్షల రూపాయలతో అధునాతన భవనాన్ని కూడా నిర్మించి రోజుకు ఆరేడు వందలమందికి అన్న దానం అన్ని రకాల కూరలతో అత్యంత రుచి కరంగా అందిస్తున్నారు. దాంతోపాటు ఆత్మకూరు పట్టణవాసుల ప్రయోజనార్థం ఒక శవయాత్రార థాన్ని తమ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేశారు. ఐదు శవశీతలపేటికలను కూడా తమ ట్రస్ట్ ద్వారా సమకూర్చారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి మట్టిఖర్చులకోసం తమవంతుగా ట్రస్ట్ ద్వారా 10వేలరూపాయల వంతున ఆర్థికసాయమందిస్తున్నారు. టెన్త్‌లో ప్రతిభచూపి అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు 20వేలు, 15వేలు, 10వేలరూపాయల వంతున ప్రోత్సాహక నగదుపారితోషికాలను అందజేస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారిని సన్మానిస్తున్నారు. నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు వేచి ఉండే ఆత్మకూరులోని మున్సిపల్ బస్టాండు, నెల్లూరుపాళెం కూడలివద్ద త్రాగునీరు లేక అందరూ అలమటిస్తుండగా గమనించిన కంచి పరమేశ్వరరెడ్డి సత్వరమే స్పందించి నిత్యంత వేలాదిమంది ప్రయాణీ కులకు శీతల త్రాగునీటిని అందిస్తున్నారు. ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 2వవార్డుకు చెందిన బండిపెంచలమ్మ, చిట్టేటి అంకయ్య కుటుంబాలను పరమేశ్వరరెడ్డి పరామర్శించి ఆయా కుటుంబాలకు 10వేలవంతున 20వేల రూపాయలను అందజేశారు. ఆయా కుటుంబాలకు తాను అండగా ఉంటానని కూడా ఆయన భరోసా ఇచ్చారు. మృతిచెందిన అనేక పేద కుటుంబాల వారికి కంచి అందజేస్తున్న ఆర్థిక సాయం ఎంతో వెసులుబాటుగా ఉంది. ఆయన దయార్థ్ర హృదయానికి అందరూ శతకోటి వందనాలు తెలుపుతున్నారు. ఇన్ని రకాలుగా సామాజికసేవలందిస్తున్న కంచి సేవలను సర్వత్రా కొనియాడుతూ ఆయనకు దైవబలం పెరగాలని, ఇంకా ఎన్నోరకాల సేవలు అందించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. సాయమందుకున్న మృతుల కుటుంబాలవారు పరమేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** భారత ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనుమడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో ఆత్మకూరు శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారాలోకేష్‌బాబు, హర్యానా గవర్నర్ బండారుదత్తాత్రేయ, మంత్రి పొంగూరు నారాయణ తదితరులు పాల్గొన్న విషయం విదితమే. కాగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు తాళ్లూరు గిరినాయుడు, పుట్టం బ్రహ్మానందరెడ్డి, కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు తదితరులు కూడా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



# పట్టభద్రులకు అప్రెంటీస్‌షిప్ అవకాశం

## ● మెప్మా టీఎంసీ మాధవి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** డిగ్రీ ఉత్తీర్ణులైన వారికి నేషనల్ అప్రెటీస్‌షిప్‌స్కామ్ (ఎన్‌ఏటిఎస్) నేషనల్ అప్రెంటీస్‌ప్రమోషన్ స్కీమ్ (ఎన్‌ఏపిఎస్) ద్వారా ఏడాది పాటు అప్రెంటీస్‌షిప్‌కు మెప్మా ఒప్పందం కుదుర్చుకున్నదని ఆత్మకూరు మెప్మా టిఎంసి జి.మాదవి పేర్కొన్నారు. అర్హులైన వారు ఈకార్యక్రమానికి నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఎన్‌ఏటిఎస్ ద్వారా ఒక సంవత్సరం పాటు నెలకు 4500రూపాయల స్టైఫండ్ లభిస్తుందన్నారు. ఈ ఏడాదికి ఆమొత్తం 54వేల రూపాయలు కాగా సేవాచార్జీలు 1000రూపాయల వంతున ఏడాదికి 12వేల రూపాయలు చెల్లించాలన్నారు. అప్రెంటీస్‌లు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఇడిపి), ఎంప్లాయబిలిటిస్కిల్స్, ఇంగ్లీష్‌స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌లో 150గంటలపాటు వర్చువల్ శిక్షణ పొందుతారన్నారు. విజయవంతమైన అభ్యర్థులు ఎన్‌ఎస్‌డిఎస్, విద్యామంత్రిత్వశాఖ నుండి సర్టిఫికేట్ అందుకుంటారన్నారు. వారి ఉద్యోగావకాశాలను పెంచు తుందని మాధవి పేర్కొన్నారు. 2021 తరువాత రెగ్యులర్ పద్ధతిలో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులైనవారు అర్హులని, అభ్యర్థులు స్వయం సహాయక సంఘాల కుటుంబాలకు చెందినవారుగా ఉండాలని వివరించారు. తగిన డాక్యుమెంట్లతో అర్హులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని మాధవి కోరారు.

# రుణదరఖాస్తుదారులకు ఇంటర్వ్యులు రేపే

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన వివిధ కార్పోరేషన్ల సబ్సిడి రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారు తమ డాక్యుమెంట్లతో ఈనె19వతేదీన ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగే స్క్రూటినికి హాజరుకావాలని స్థానిక ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా కమ్మ, రెడ్డి, కాపు, ఈబీసీ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ కార్పోరేషన్ల ద్వారా ఆత్మకూరు మండలానికి 46సబ్సిడి రుణాలయూనిట్లను కేటాయించారన్నారు. ఈ రుణాలకోసం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి పలువురు దరఖాస్తులు చేసి ఉన్నారన్నారు. వారందరూ ఈనెల 19వతేదీ ఉదయం మండలపరిషత్ కార్యాలయంలో తాను, బ్యాంకర్లు నిర్వహించే స్క్రూటిని కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు. దరఖాస్తుదారులు తమకు సంబందించి అన్ని ధృవపత్రాలతో హాజరుకావాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు.

# అంగన్‌వాడీల పట్ల నిర్లక్ష్యం వీడాలి : సీఐటీయు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులపట్ల కేంత్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యవైఖరి విడనాడి మానవతాధృక్పథంతో యోచించి న్యాయమైన కోర్కెలను ఆమోదించాలని సిఐటియు, అంగన్‌వాడీవర్కర్స్ అండ్ హెల్పర్స్‌యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ కోర్కెలను ప్రభుత్వం ఆమోదించడంలేదని, కనీసవేతనాలివ్వడం లేదని, జీతాలు పెంచడం లేదని, ఇతరత్రా సమస్యలు పరిష్కరించడం లేదంటూ సిఐటియు అనుబంధ అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరులోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తమ డిమాండ్లను ఆమోదించాలంటూ వారు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు ఏ.మహేష్, అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్‌కమిటీ లీడర్లు కె.రమణమ్మ, టి.సునీత, షేక్ హమీదున్నీసా, జి.సుప్రజ, సెక్టారు లీడర్లు ఆర్.సుప్రజ, ఎస్.విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.భారతి, కె.కుసుమ, వేణుమాధవి, జమీల, నాగరత్నమ్మ, విజయలక్ష్మి, పుష్పకళ, రూతమ్మ, ఆత్మకూరు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# వంద శాతం గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి కృషి చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి, వంద శాతం లక్ష్యాలను సాధించాలని కమిషనర్ సూర్యతేజ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో వారాంతపు సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి ప్రతి కార్యదర్శి క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. అందుబాటులో లేని భవన యజమానులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్లైన్ ద్వారా చెల్లింపులు చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. సచివాలయాల వారీగా సంబంధిత డీఈలు, ఏఈలు పన్ను వసూళ్ల ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొని బకాయిలు వసూళ్లు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లలో వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ అమెనిటీస్ కార్యదర్శులు వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు. అదేవిధంగా సచివాలయాల వారిగా క్రమం తప్పకుండా తాగునీటి నాణ్యత పరీక్షలను నిర్వహించి ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా నమోదు చేయించాలని సూచించారు. సచివాలయాల పరిధిలో రోడ్లపై ఉన్న గుంతల వివరాలను నివేదిక రూపంలో అందజేయాలని, వంద శాతం గుంతలు లేని రోడ్ల నిర్మాణానికి ప్రతి ఒక్క అమెనిటీస్ కార్యదర్శి కృషి చేయాలని సూచించారు. విద్యుత్ స్తంభం ఉన్న ప్రతి చోట తప్పకుండా విద్యుత్ వీధి దీపాలను ఏర్పాటు చేయాలని, జంక్షన్లలో, ఇతర అవసరమైన ప్రాంతాలలో ఎక్కువ వెలుగులను ఇచ్చే హైమాక్స్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఈఈ శేషగిరిరావు, డీఈఈలు, ఏఈలు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం : ముస్లీం మైనార్టీ నేత సయ్యద్ సమీ




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం మైనార్టీ నేత సయ్యద్ సమీ పేర్కొన్నారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నెల్లూరు నగరంలోని స్థానిక కోటమిట్ట యూసుఫ్పియా మసీదు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నెల్లూరు నగరానికి చెందిన ముస్లిం ఐక్యవేదిక సభ్యులు సోమవారం ప్రదర్శన నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సమీ హుసేని మాట్లాడుతూ.. వక్ఫ్ చట్ట సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధమని చట్ట విరుద్ధమని దీనిని వ్యతిరేకిస్తున్నామన్నారు. జాయింట్ పార్లమెంట్ కమిటీ రిపోర్ట్ ప్రతిపక్ష ఎంపీల గొంతు నొక్కి రాజ్యసభలో ఆమోదించడం దురదృష్టకరమని, జేపీసీ ప్రతిపాదనలోని 44 ప్రతిపాదనలో ఒక్కటి కూడా ఆమోదించకపోవడం దురుద్దేశంతో కూడుకున్నదన్నారు, రాష్ట్రంలోని ఎన్‌డీఏ కూటమి భాగస్వామ్య ఎన్నికల అప్పుడు ముస్లింలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారని ఈ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించాలన్నారు. మార్చి 10వ తేదీ ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశాలలో ప్రతిపక్షాలు వెల్లడిస్తున్న అంశాలను పరిగణలలోకి తీసుకోవాలని లేకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని తెలియజేశారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, అంజా హుస్సేనీ, జుబేర్, జియావుల్హక్, ఖలీల్, నెల్లూరు నగరానికి చెందిన ముస్లిం మత పెద్దలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు స్పందించి దళితులకు న్యాయం చేయండి



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సైదాపురం గ్రామ గిరిజనులు దళితులు వడ్డెర కులంకు చెందిన వారు నెల్లూరు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. సైదాపురం మండల, సైదాపురం గ్రామానికి చెందిన గిరిజనులు, దళితులు, వడ్డెర కులములకి చెందిన గద్దల తిప్పకు చెందిన 793 సర్వే నెంబర్ 114 ఎకరాలు ప్రభుత్వ భూమిలో ఈ కులముకు చెందిన 50మంది గిరిజన దళితులు అప్పు చేసి చెట్టు పుట్ట కొట్టుకుని వర్షాధార పంట మినుము పెసర పండించుకుంటూ 50 కుటుంబాలు 4 సంవత్సరాల నుండి నిమ్మచెట్లు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొన్ని రోజుల నుండి సైదాపురం తహసిల్దార్, వీఆర్వో పోలీసులను పొలం దగ్గరకు పంపించి ఈ పొలంలోకి ఎవరు వచ్చే దానికి లేదు అంటూ పొలం ఎవరు సాగు చేయకూడదని సాగులో ఉన్న పొలం నుండి గిరిజన దళితులను ఇబ్బంది పెడుతున్నారు. గిరిజన దళితులు ఎమ్మార్వోని విఆర్ఓ వివరణ అడిగితే ఇది ప్రభుత్వ భూమి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ పొలంలోనికి సాగు చేసుకోవడానికి కుదరదని సమాధానం చెబుతున్నారు. అదే విధంగా దళితులు గిరిజనులు సాగు చేసుకోవడానికి వీలు లేదని నిమ్మ చెట్లను తీసేశారు. ప్రస్తుతం ఉన్నటువంటి తహసిల్దార్ రెండు నెలల నుండి మమ్మల్ని ఇప్పుడు ఉన్న అధికారులు వీఆర్వో గ్రామంలోని గిరిజనులను దళితులను పొలంలోకి పోనివ్వకుండా ఇబ్బందులకు గురిచేసి పోలీస్ స్టేషన్లకు మమ్మల్ని తిప్పుతూ మా పొలంలో పంటలు వేయకుండా మమ్మల్ని నాన రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. కావున జిల్లా కలెక్టర్ మా యందు దయవుంచి ఈ పొలంని సాగు చేసుకునే దానికి అనుమతి కల్పించి 50కుటుంబాలను ఆదుకోవాలని గిరిజన దళితులు తెలిపారు.

# టీచర్ సుబ్బయ్య సేవలు చిరస్మరణీయం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు స్వర్గీయ నరసాపురం సుబ్బయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక ఏపీటీఎఫ్ భవన్‌లో ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ టీచర్, సుబ్బయ్య సంతాప సభను ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ముందుగా నరసాపురం సుబ్బయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సుబ్బయ్య ఉపాధ్యాయ ఉద్యమ నేతగా ఉపాధ్యాయ సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారన్నారు. కామ్రేడ్ సుబ్బయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా సేవా కార్యక్రమాల్లో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమన్నారు. పెన్షనర్ల కోసం తన సమయాన్ని కేటాయించి, పెన్షనర్ల సమస్యలపై తక్షణ పరిష్కారం కోసం ప్రయత్నం చేసేవారన్నారు. ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన సుబ్బయ్య మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సబ్బయ్య మాస్టర్‌తో తమకు గల అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎప్ అధ్యక్షులు మాల్యాద్రి రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, రిటైర్డ్ హెడ్మాస్టర్ కోటేశ్వరరావు, రామకృష్ణ, సుబ్బయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల ఆందోళన

**రాపూరు, మేజర్‌న్యూస్ :** సీఐటీయు ఆద్వర్యంలో రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు రాపూరు ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయు కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం దారుణమన్నారు. అలా చేయని పక్షంలో ఆందోళన కార్యక్రమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యకర్తలకు 26వేల రూపాయల కనీస వేతనం, టీఏ, ఈఎస్ఐసి ప్రయోజనాలు అందించాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్న సూపర్ వైజర్ పోస్టులను అంగన్వాడీ కార్యకర్తలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకి చేరువ చేసేది అంగన్వాడీలే అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ అధ్యక్షురాలు జయసుధ, ఉపాధ్యక్షురాలు సుభాషిణి, కార్యదర్శి ప్రమీల, కోశాధికారి లక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

# పర్వత రెడ్డితో వైసీపీ విద్యార్థి విభాగం నేతలు భేటీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ వైసీపీ నగర కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని సోమవారం 9వ డివిజన్ వైసీపీ విద్యార్థి విభాగం నేత చంద్ర ఆధ్వర్యంలో విద్యార్థి విభాగం నేతలు కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డితో వారు విద్యారంగ సమస్యలపై చర్చించారు. భవిష్యత్తులో విద్యార్థులకు అండగా వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జరిపే పోరాటాలకు సహాయ సహకారాలు అందించాలని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి, విద్యార్థి విభాగం నేతలు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ రెడ్డితో వైసీపీ నాయకులు బేటి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రాంజీ నగర్ వైసీపీ నగర కార్యాలయంలో సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజక వర్గ ఇన్‌చార్జ, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని 53వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు వెంగళరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు కలిశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డితో వారు డివిజన్ సమస్యలపై చర్చించి వైసీపీ పార్టీ బలోపేతం దిశగా పని చేస్తామని తెలిపారు.

# ఒకే రోజు ప్రజలచేత 105 శంఖుస్థాపనలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో మార్చి 9వ తేదీ ఒకేరోజు ప్రజల చేత 105 శంకుస్థాపనలు నిర్వహిస్తున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రూరల్ నియోజకవర్గంలో రూ.191 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. వీటిలో కొన్ని పనులు పూర్తికాగా, మరికొన్ని పనులు జరుగుతున్నాయి. మరికొన్ని పనులు మార్చి 9వ తేదీన 105 పనులకు శంకుస్థాపనలు చేస్తామన్నారు. ఇందులో రూ.116 కోట్లతో రూరల్ నియోజవర్గంలోని అన్ని డివిజన్లలో, అన్ని గ్రామాలలో జరుగుచున్న పనులుగాక, మరో రూ.75 కోట్ల వ్యయంతో నెల్లూరు రూరల్ నియోజవర్గ పరిధిలో బైపాస్ రోడ్డులో 2 ఫ్లైఓవర్ పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. నెల్లూరు రూరల్ నియోజవర్గంలో సాగుతున్న అభివృద్ధి పనులలో ప్రజలచేత ప్రారంభించాలని, ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మొత్తం 105 శంఖుస్థాపనలో ప్రజలతో కలసి 51 చోట్ల నేను స్వయంగా పాల్గొంటాను. అలాగే మరో 54 చోట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొంటారు. ఎక్కడికక్కడే స్థానిక ప్రజలతోపాటు తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజేపి నాయకులు ఇందులో పాల్గొంటారన్నారు. 9వ తేది నుంచి ప్రారంభం. అవుతున్న అభివృద్ధి పనులు అక్షరాల 2 నెలల్లో పూర్తిచేసి ప్రజలకు అందిస్తాం. ఈ అవకాశం నాకు కల్పించి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టీడీపీ నాయకులు షంషుద్దీన్ పాల్గొన్నారు.

# నిర్దిష్ట గడువులోపు పరిష్కారాలను అందించండి

● అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న స్థానిక సమస్యలకు నిర్దేశించిన గడువు లోపు పరిష్కారం అందించాలని అధికారులను అదనపు కమిషనర్ వై.ఓ.నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ.. టిడ్కో గృహాలు క్యాన్సిల్ అయిన వారికి వారు చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించడంతోపాటు, ఆయా గృహాలను నూతన లబ్ధిదారులకు కేటాయించనున్నామని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి ప్రజల నుంచి ఎక్కువగా రోడ్ల మరమ్మతు పనులు, నూతన రోడ్ల మంజూరు, నూతనంగా డ్రైను కాలువల నిర్మాణం కోసం విజ్ఞాపనలు అందుకున్నామని తెలిపారు. పబ్లిక్ హెల్త్ విభాగానికి సంబంధించి జనావాసాల మధ్య చికెన్ షాప్‌లను నిర్వహించడాన్ని అభ్యంతరం వ్యక్తం చేస్తున్న విజ్ఞాపన అందుకున్నామని తెలిపారు. రెవెన్యూ విభాగానికి సంబంధించి అసెస్మెంట్ నెంబర్లలో చిన్నపాటి సవరణలు, మార్పు, చేర్పులను గురించి ఎక్కువగా వినతులు అందుకున్నామని వెల్లడించారు. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి రోడ్డు ఆక్రమణలు, అక్రమ నిర్మా ణాల గురించి, మార్టగేజ్ విడుదల గురించి అర్జీలు అందుకున్నామని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక సమస్యలను కమాండ్ కంట్రోల్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్‌కి ఫోన్ ద్వారా తెలియజేస్తే తక్షణమే స్పందించి ఫిర్యాదును పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఫిర్యాదుదారులు తమ సమస్యలను 94940 18118 నెంబరుకు వాట్సప్ ద్వారా లేదా 0861-2356777, 0861-2316777 హెల్ప్ లైన్ నెంబర్లకు ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల లోపు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్-11, హౌసింగ్-28, టౌన్ ప్లానింగ్-15, రెవెన్యూ-4, అకౌంట్స్-9, పబ్లిక్ హెల్త్-4, అప్మాస్-2, మొత్తం-73 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డీసీపీ పద్మజ, మేనేజర్ ఇనాయతుల్లా, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# వాకర్స్ ఎక్కువ.. వసతులు తక్కువ



పచ్చదనం కంటే పిచ్చి మొక్కలు ఎక్కువ

**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరం లోని స్వర్ణాల చెరువు ఘాటు వద్ద కనీస వసతులు లేవు. ఈ ఘాట్ వద్ద నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో వేసిన సిమెంట్ రోడ్డు అప్పుడే పగుళ్లు ఇచ్చి దుర్భరంగా మారింది. నిత్యం వాకర్స్‌తో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో కనీస వసతులు లేకపోవడం విశేషం. ఉదయం, సాయంత్రం వేళల్లో ఇక్కడ వాకర్స్ వస్తుంటారు. ఎంతో విశాలంగా ఉండే ఈ ప్రాంతంలో వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తున్నాయి. అయితే నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో వేసిన రోడ్డు అక్కడక్కడ పగుళ్ళు ఇచ్చి ఉన్నాయి. అదేవిధంగా పచ్చదనంతో ఆహ్లాదకరంగా ఉండవలసిన అక్కడ వాతావరణం పిచ్చి మొక్కలతో నిండిపోయింది. అలాగే చెరువు వద్ద వ్యర్థాలు కూడా వేయడం విశేషం. సాయంత్ర సమయంలో చల్లటి వాతావరణంతో ఉండే ఆ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తే వాకర్సు ఇంకా పెరిగే అవకాశం ఉంది. అలాగే పచ్చదనంతో ఉండవలసిన ఆ ప్రాంతంలో విషపూరిత చెట్ల అయినటువంటి క్రోనో కార్పస్ మొక్కలను అధికారులు ఏర్పాటు చేయడం విశేషం. నగరపాలక సంస్థ పరిధిలోని 41 డివిజన్‌కు సంబంధించిన ఆ ప్రాంతంలో చల్లటి వాతావరణంతో స్వర్ణాల చెరువు ఘాటు వద్ద ప్రజలతో సందడిగా ఉంటుంది. అయితే అక్కడ ప్రజలకు అవసరమైన కనీస వసతులు అధికారులు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. ఇకనైనా నగరపాలక సంస్థ, నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు ఈ ప్రాంత అభివృద్ధిపై దృష్టి పెట్టి ప్రజలకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతం పర్యాటక ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది.

# రంగనాథుని బ్రహ్మోత్సవముల గుంజ ప్రతిష్ట

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకుల పేటలోని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు సోమవారం ఉదయం దేవస్థానం నందు మార్చి 9 నుండి 20వ తేదీ వరకు జరుగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలకు సంబంధించి గుంజ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో గుంజను పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి శాస్త్రోక్తంగా పూజలు చేసి గుంజ నాటడం జరిగినది. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన చైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, దేవస్థాన అర్చకులు, సిబ్బంది ఈ కార్యక్రమం నందు పాల్గొన్నారు.



సూర్య



విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాలెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

## కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడ




**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నందు రాష్ట్ర ప్రయోజనాలు ఎక్కడ ఉన్నాయని మండల సీపీఎం పార్టీ నాయకత్వం తీవ్రంగా ప్రశ్నించింది. సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ప్రజా వ్యతిరేక కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకించండి అంటూ అనే నినాదంతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. మండల పార్టీ సెక్రటరీ గడ్డం అంకయ్య, సీనియర్ నాయకులు నక్క రాజయ్య, కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పార్టీ నాయకులు మాట్లాడారు. పోలవరం, అమరావతి, ఉక్కు పరిశ్రమ, ప్రత్యేక హోదా అంశాలు బడ్జెట్లో లేకుండా పోవడం దారుణమైన విషయమని విమర్శించారు. పార్లమెంటులో ఆంధ్ర రాష్ట్ర ఎంపీలు నోరు విప్పకపోవడం ఎంతవరకు సమంజసమని సిపిఎం పార్టీ నాయకులు అన్నారు. ప్రజల కోసం బడ్జెట్ లేకుండా పెద్దల కోసం బడ్జెట్ ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు కమిషనర్‌కు వినతి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులను ఆఫ్ కాబ్ పనులను చేస్తున్న వారిని తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విషయం తెలుసుకున్న పారిశుద్ధ్య కార్మికులు సోమవారం సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేందుకు కావలి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందించారు. కమిషనర్ మాట్లాడుతూ.. ఇంకా ప్రభుత్వం దగ్గర నుంచి ఏ సమాచారం అందలేదని కాబట్టి ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కార్మికులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో వేణు ఇతర కార్మికులు పాల్గొన్నారు.

## ముగిసిన.. నారాయణ స్పోర్ట్స్ డే

**నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :** నారాయణ విద్యాసంస్థల స్పోర్ట్స్ డే సోమవారంతో ముగిసింది. ఎంతో వైభవంగా రెండు రోజుల పాటు జరిగిన ఈ క్రీడత్సావాలు విద్యార్థులలో మానసిక ఊళ్ళశాన్ని నింపాయి. ఈ కార్య క్రంలో ఏజీఎంలు, బ్రాంచ్ ప్రిన్సిపాల్స్, విద్యార్థులు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

